

జగ్గరామ్‌తండాలో నంద్యానాయక్, పింప్లి దంపతుల విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

# తల్లిదండ్రుల త్యాగం మరువలేనిది

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- జగ్గరామ్‌తండాలో నంద్యానాయక్, పింప్లి దంపతుల విగ్రహాలు ఆవిష్కరణ

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 15 : పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తల్లిదండ్రులు చేసే త్యాగం ఎనలేనిదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని హనుమనాయక్‌తండా ఆవాసం జగ్గరామ్‌తండాలో సింగరేణి కాలరీస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ధరావత్ పంతులానాయక్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధరావత్ కరుణాకర్ తల్లిదండ్రులు నంద్యానాయక్, పింప్లి దంపతుల విగ్రహాలను మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. ఊరికి దూరంగా అనాగరికంగా ఉండే రోజుల్లో నాలుగు దశాబ్దాల క్రితం తమ సంతానానికి విద్యను అందించేందుకు పింప్లి చేసిన కృషిని మంత్రి కొనియాడారు. వారి ఆశయ సాధనకు పేద వర్గాల్లోని విద్యావంతులకు ఉన్నత విద్య అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్, కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌ట్యాక్స్ లావుడ్య జీవన్‌లాల్, సింగరేణి డైరెక్టర్ బలరామ్‌నాయక్, సోషల్ వెల్ఫేర్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ హరికిషన్, జడ్పీటీసీలు జీడి భిక్షం, సంజీవనాయక్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌నాయుడు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న తెలంగాణ ఎరుకలి సంఘం నాయకులు

# బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎరుకలకు పెద్దపీట

- తెలంగాణ ఎరుకలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ

బొడ్రాయిబజార్, అక్టోబర్ 15 : రాష్ట్రంలో ఎరుకలను గుర్తించి వారి సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలంగాణ ఎరుకలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ అన్నారు. ఆదివారం స్థానిక మిర్చి యార్డులో ఏర్పాటు చేసిన ఎరుకల సాధికార పథకం ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట ప్రభుత్వం ఎరుకలను గుర్తించి పందుల పెంపకం ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్ సమగ్ర అబివృద్ధి కోసం కొత్త పందుల పెంపకం విధానాన్ని అమలు చేయడానికి జీఓ జారీ చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం నల్లగొండ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగొండ వీరన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయిపురం వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి బండమిది యల్లయ్య, ఉపాధ్యక్షులు నల్లగొండ రాజు, కోనేటి అంజయ్య, తిరుపతిరావు, సుల్తాన్ నరేశ్, అంగడి ఉపేందర్, జిల్లా కార్యదర్శులు దశరథ, కృష్ణ, వెంకన్న, రాయిపూడి కాటమరాజు, ఉపేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, వెంకటేశ్వర్లు, శ్రీరామ్ రామ్మూర్తి, సోములు, రాంబాబు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్‌కు నివాళి

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 15 : మాజీ రాష్ట్రపతి దివంగత అబ్బుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యుడు హమీద్ ఖాన్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. బుర్రి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమా, వీరూనాయుడు, అనీల్, సాయి, పద్మ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## సూర్యాపేట కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా లింగాచారి

బొడ్రాయిబజార్, అక్టోబర్ 15 : సూర్యాపేట పట్టణ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఓటింగ్ పద్ధతిలో ఆ సంఘం కార్యాలయంలో ఎన్నుకున్నారు. మొత్తం 692 మంది సభ్యులకు 484 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా బైరోజు లింగాచారి(138 ఓట్ల మెజార్టీ), ప్రధాన కార్యదర్శిగా కట్టోజు గోపి(70 ఓట్ల మెజార్టీ), ఉపాధ్యక్షుడిగా పర్వతం భూషణంచారి, సహాయ కార్యదర్శిగా బహురోజు ఉపేందర్‌చారి ఎన్నికయ్యారు. నూతన కమిటీని భానుపురి భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్ అభినందించి శాలువా, పూలమాలలతో సత్కరించారు. కమిటీ నూతన అధ్యక్షుడు లింగాచారి మాట్లాడుతూ.. తమ సంఘ భవనానికి 10 గుంటల స్థలాన్ని కేటాయించిన మంత్రి జగదీశ్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోతుగంటి వీరాచారి, చిలకమర్రి గోవిందాచారి, మామిల్లపల్లి భరతాచారి, మారోజు శ్రీనివాసాచారి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. భానుపురి భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకన్న, కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



కొత్త కమిటీని అభినందిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్

# మాటతప్పని ముఖ్యమంత్రి మన కేసీఆర్

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ఆయనదే
- మూడోసారి రాష్ట్ర సీఎం కేసీఆరే
- సూర్యాపేట ఎమ్మెల్యేగా జగదీశ్‌రెడ్డికి హ్యాట్రిక్ ఖరారు
- బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వైవీ, నిమ్మల, పెరుమాళ్ల, జీడి
- మ్యానిఫెస్టో విడుదల పట్ల హర్షం
- .. అంబరాన్నంటిన సంబురాలు

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15 : మాట తప్పని.. మడమ తిప్పని.. దమ్మున్న ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని.. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు.వినూత్న పథకాలతో కూడిన సంచలనాత్మకమైన మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. పటాకులు కాల్చి స్వీట్లు తినిపించుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్, సూర్యాపేటకు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా జగదీశ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. వేడుకల్లో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులుగౌడ్, కౌన్సిలర్లు, నాయకులు తాహెర్ పాషా, అన్నెపర్తి రాజేశ్, ఆకుల లవకుశ, కక్కిరేణి నాగయ్య, కుంభం రాజేందర్, బత్తుల రమేశ్, బైరబోయిన శ్రీను, అయూబ్ ఖాన్, అమరవాది శ్రవణ్, జాటోత్ లక్ష్మీమకట్‌లాల్, సల్మా మస్తాన్, కరుణశ్రీ, విజయ, నస్రీన్, ఫాతిమా, షర్మిల, రహిమా, జానీబేగంతో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి.



సూర్యాపేట టౌన్ : సూర్యాపేటలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

### పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా మేనిఫెస్టో..

పెన్‌పహాడ్ : పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించినట్లు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ మండలాధ్యక్షుడు దొంగరి యుగేంధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబురాల్లో వారు మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మామిడి అంజయ్య, నాతాల జానకిరాంరెడ్డి, తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బయ్య, జూలకంటి వెంకట్‌రెడ్డి, స్వర్ణ, షరీపుద్దీన్, మండలి కృష్ణ, భుక్యా రవీందర్, లక్ష్మణ్, రఫీ, మస్తాన్, మురళి పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి

### బీఆర్‌ఎస్‌తోనే సుస్థిర అభివృద్ధి..

ఆత్మకూర్.ఎస్ : బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు అన్నారు. నెమ్మికల్ గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బెల్లంకొండ యాదగిరి, సర్పంచ్ గంపల దావీదు, ఎంపీటీసీలు ఎడవెల్లి ముత్తయ్య, మిర్యాల వెంకట్‌రెడ్డి, ముద్దం మధుసూదన్‌రెడ్డి, తంగెళ్ల మధుసూదన్‌రెడ్డి, క్రాంతినాయక్, గంపల సుందర్, వెంకన్ననాయక్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం..

చివ్వెంల : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ హాట్రిక్ విజయం ఖాయమని, మూడోసారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారని, సూర్యాపేటలోనూ మంత్రి జగదీశ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, ఉపాధ్యక్షుడు రావిచెట్టు సత్యం, జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, ధరావత్ బాబూనాయక్, బీఆర్‌ఎస్ మండల యువజన నాయకులు పుట్టా గురువేందర్, భుక్యా నాగూనాయక్, సుంకరి హనుమంతరావు, దొంగరి కోటేశ్వర్‌రావు, ధరావత్ సాగర్, తిరుపతయ్య, కోటయ్య, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఆర్‌ఎస్ మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రేణులు టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ సతీశ్‌కుమార్, నాయకులు బత్తుల శ్రీనివాస్, సందీప్, షకీల్, రవీందర్, బాబు, నాని, త్రిశుల్, ఖాసీం పాల్గొన్నారు.

### జనరంజక మేనిఫెస్టో..

మద్దిరాల : బీఆర్‌ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో జనరంజకంగా ఉన్నదని రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. వడ్డాణం మధుసూదన్, వెంకట్‌రెడ్డి, మోడెం వెంకన్న, సతీశ్, మురళి, లింగయ్య, రవి పాల్గొన్నారు.



తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో పటాకులు కాల్చి హర్షం వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు



తుంగతుర్తి : సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ మండల నాయకులు

(మొదటి పేజీ తరువాయి)

దామోదర్‌రెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి మధ్య టికెట్ కోసం గట్టి పోటీ నెలకొంది. తుంగతుర్తిలో అద్దంకి దయాకర్ కాదంటే ఎవరేనేది స్పష్టత లేదు. భువనగిరిలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి దాదాపు ఖరారే అని చర్చ నడుస్తున్నా... స్థానికంగా ఉన్న బీసీ నేత రామంజనేయగౌడ్ బీసీ కోటాలో పట్టుబడుతున్నారు. మునుగోడును పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయిస్తారని ఆది నుంచి చర్చ ఉన్నా..తాజాగా లేదని తెలుస్తున్నది. దాంతో అక్కడ చెలమళ్ల కృష్ణారెడ్డికి టికెట్ రావచ్చని భావన. మిర్యాలగూడ టికెట్‌ను పొత్తులో భాగంగా సీపీఎంకి కేటాయిస్తారన్న చర్చ ఉంది. ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే బాలూనాయక్, వడ్త్యా రమేశ్‌నాయక్, కిషన్‌నాయక్‌ల మధ్య టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే ప్రకటించిన నకిరేకల్‌లో ఇన్నాళ్లు టికెట్టు ఆశించిన దైద రవీందర్, వేదాసు శ్రీధర్, కొండేటి మల్లయ్య లాంటి వాళ్లు ఏ మాత్రం సహకారం అందిస్తారనేది చూడాల్సిందే. ఇక ఆలేరులో బోరెడ్డి అయోధ్యరెడ్డి, కట్కూరి రాంచంద్రారెడ్డి లాంటి నేతలు కూడా బీర్ల ఐలయ్య అభ్యర్థిత్వానికి ఏ మేరకు సపోర్టు చేస్తారనేది సందేహాస్పదంగానే ఉంది. నల్లగొండలోనూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి బీసీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేక కనిపిస్తున్నది.